

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం 03 మార్చి 2026 - పేజీలు 9




## ట్రాఫిక్ సమస్య తీర్చండి..
# మహాప్రభో..!

- నరసరావుపేటలో ట్రాఫిక్ సమస్యతో తీరని తలనొప్పి
- పార్కింగ్ స్థలాల లేకపోవటంతో రోడ్లపైనే వాహనాలు
- రోడ్ల పైనే నాలుగు చక్రాల బండ్లు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్నాలలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రద్దీ ప్రాంతాలు, మార్కెట్ ప్రాంతాల్లో ట్రాఫిక్ కుదుపులు సాధారణంగా మారాయి. కనీసం నడిచే స్థలం లేక వాహనదారులు, పాదచారులు నానా అవస్థలు పడుతున్నారు. పట్టణంలో సరైన పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో వాహనదారులు తమ ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను రోడ్లపైనే నిలుపుతున్నారు. దీనివల్ల ఇప్పటికే సన్నగా ఉన్న రహదారులు మరింత కుదించబడి ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి.

మిగతా 02



## 9 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేత

**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా కారుణ్య నియామకాల క్రింద 9 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఆర్. వెంకట సుబ్బారావు, జూనియర్ అసిస్టెంట్ కంకంప్యూటర్ అసిస్టెంట్ సెకండరి హెల్త్ డిపార్ట్మెంట్, ఎం. శ్యామ్ కుమార్,

03 పేజీలో




## సెలవు రోజుల్లోను పనిచేయనున్న జిఎంసి క్యాష్ కౌంటర్లు

### నగర కమిషనర్ మయూర్ అశోక్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఆస్తి పన్ను, బకాయిలు 2025-26 ఆర్థిక సంవత్సరంనకు సంబందించి చెల్లించుటకు వీలుగా మంగళవారం (హోళీ) శెలవు రోజైనప్పటికీ కూడా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల్లో పన్ను చెల్లింపు కేంద్రాలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తాయని, బకాయిదార్లు పన్నుకు సంబదించి ఏమైనా సందేహాలు ఉంటే ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉండే జిఎంసి కాల్ సెంటర్ 0863-2345103కి కాల్ చేస్తే పూర్తి వివరాలు అందిస్తామని నగర కమిషనర్ కె.మయూర్

03 పేజీలో

### కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవాలయం
## నేడు మూసివేత



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం కోటప్పకొండ లోని ప్రముఖ శైవ క్షేత్రమైన త్రికోటేశ్వర స్వామి దేవాలయం ఈ నెల 3న చంద్రగ్రహణం కారణంగా మూసివేస్తున్నట్లు అర్చకులు లక్ష్మీనారాయణ శర్మ తెలిపారు. చంద్రగ్రహణం మధ్యాహ్నం నుంచి ప్రారంభమవుతుంది. దీని కారణంగా ఆలయ ద్వారాలు 3వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 4వ తేదీ ఉదయం 8 గంటల వరకు మూసివుంటాయి. గ్రహణం ముగిసిన తర్వాత శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి, సాధారణ దర్శనాలు పునఃప్రారంభిస్తామని అర్చకులు వెల్లడించారు.

### అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే
## అధికారులపై చర్యలు

**జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా**



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** పీజీ ఆర్ఎస్ అర్జీల పరిష్కారం లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరం లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ , జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు గంగరాజు, లక్ష్మీ కుమారి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలో పి.జి.ఆర్.ఎస్‌కు

3 లో

### మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల్లో
## వేగం పెంచుతాం

- నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి
- కేంద్ర మంత్రి డా పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను పూర్తి స్థాయిలో కల్పించి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక ప్రకారం కృషి చేస్తున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో

3 లో

### అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టితో
## పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో

మిగతా 03

# రొంపిచెర్ల విద్యుత్ రంగానికి మహర్దశ

**– ఎమ్మెల్యే చొరవతో రూ.4.40 కోట్ల నిధుల వెల్లువ – 24 గంటల 3–ఫేస్ విద్యుత్ కోసం ఎమ్మెల్యే అరవిందబాబు ప్రత్యేక కృషి**





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గ సర్వతోముఖాభి వృద్ధే లక్ష్యంగా, ప్రజల కష్టాలను తీర్చడమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రత్యేక చొరవతో రోంపిచర్ల మండల విద్యుత్ రంగానికి సరికొత్త వెలుగులు వచ్చాయి. మండల వ్యాప్తంగా ఏళ్ల తరబడి నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారా నికి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నుండి భారీగా నిధులను మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే అసాధారణ విజయం సాధించారు. సుమారు 4.40 కోట్ల రూపాయల భారీ వ్యయంతో రోంపిచర్ల సెక్షన్ పరిధిలో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

### ఆర్డిఎస్ఎస్ పథకం (రూ. 1.04 కోట్లు)

గోగులపాడు, కొనకంచివారిపాలెం గ్రామాల్లో 9 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, 800 విద్యుత్ స్తంభాలు, 24 కిలోమీటర్ల మేర కొత్త విద్యుత్ లైన్ల ఏర్పా టు పనులు సాగుతున్నాయి.

### ఎల్ డబ్ల్యూ ఈ పథకం (రూ. 2.70 కోట్లు)

సుబ్బయ్యపాలెం, అచ్చయ్యపాలెం, అలవల, తురుమెళ్ల, చిరుపోతులవారిపాలెం, ముత్తా పల్లి, వడ్లముడివారిపాలెం గ్రామాల్లో 21 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, 1700 పైగా విద్యుత్ స్తంభాలు మరియు 52 కిలోమీటర్ల మేర లైన్ విస్తరణ పనులు పురోగతిలో ఉన్నాయి.

### 24 గంటల 3–ఫేస్ విద్యుత్

రోంపిచర్ల గ్రామంలో గతంలో ఉన్న సింగిల్ ఫేస్ విద్యుత్ స్థానంలో, రూ. 66 లక్షల వ్యయంతో నిరంతరాయంగా 24 గంటల పాటు నాణ్యమైన 3–ఫేస్ విద్యుత్ సరఫరాను అందుబాటులోకి తెస్తున్నారు. దీని ద్వారా సుమారు 980 కుటుంబాలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరనుంది.

### ప్రజా పక్షపాతి మన ఎమ్మెల్యే

అభివృద్ధి అంటే మాటలు కాదు చేతలలో నిరూపిస్తున్న డాక్టర్ చదలవాడ అరవిందబాబు క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించి, అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ ఈ నిధులను రాబట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంత భారీ స్థాయిలో నిధులు మంజూ రు కావడంపై మండల ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ, నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే కి గ్రామ స్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబోట్లు, డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఉత్సా హంగా పాల్గొన్నారు. ప్రగతి ప్రదాత డాక్టర్ చదలవాడ అరవిందబాబు నాయకత్వంలో నరసరావుపేట నియోజకవర్గం సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది.

# ట్రాఫిక్ సమస్య తీర్చండి.. మహాప్రభో..!

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా కార్యాలయ సమయాలు, పాఠశాలల ప్రారంభం, ముగింపు వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. ముఖ్యంగా మల్లమ్మ సెంటర్ ట్రాపిక్ సిగ్నల్, శివుడి బొమ్మ, కోటసెంటర్ లో ట్రాఫిక్ కు అంతరాయము ఏర్పాడుతుంది. ట్రాఫిక్ పోలీసులు ఎన్ని విధాలుగా అవగాహన కల్పిస్తున్నా కొందరు వాహనదారులు మాత్రం నిబంధనలు పాటించడంలే దని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నో పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలు నిలిపినా పట్టించుకోని పరిస్థితి నెలకొంది.



పలుమార్లు జరిమానాలు విధిస్తున్నా మార్పు కనిపించడం లేదని పోలీసులు వాపోతున్నారు. రోడ్లపైనే వాహనాలు, నాలుగు చక్రాల బండ్లు నిలిపితే ట్రాఫిక్ ఎలా సాఫీగా సాగుతుంది? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సరైన పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయకపోతే ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని పట్టణవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్, ట్రాఫిక్ అధికారులు సమన్వయంతో పనిచేసి పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# మెస్ ఛార్జీలు పెంచలేని ప్రభుత్వం అభివృద్ధి ఎలా సాధ్యం

**– "200 మందికి 2 బాత్‌రూమ్‌లతో ఇబ్బందులు**

**– కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ**

**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా పరిధిలోని ప్రభుత్వ సాంఘిక, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా కమిటీ నాయకులు జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే పవన్ కుమార్, షేక్ సమీర్ మాట్లాడుతూ, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్నారు. పెరిగిన ధరలకు అనుగు ణంగా మెస్ ఛార్జీలు పెంచకపోవడం వల్ల విద్యార్థులు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని తెలిపారు. కళాశాల విద్యార్థులకు రూ.3,000/- పాఠశాల విద్యార్థులకు రూ.2,500/- మెస్ ఛార్జీలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గవర్నమెంట్ ఎస్సీ బాయ్స్ హాస్టల్, లో 200 మంది విద్యార్థులకు కేవలం 2 బాత్‌రూమ్‌లు మాత్రమే ఉండటం తీవ్రమైన ఇబ్బందులకు దారితీస్తోందని, వెంటనే అదనపు సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. హాస్టళ్ల నిర్వహణ, మరమ్మతుల



కోసం తగిన నిధులు లేకపోవడం వల్ల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు శాశ్వత భవనాలు నిర్మించాలని కోరారు. ఖాళీగా ఉన్న వార్డెన్, వాచ్‌మెన్, కుక్, కమాటి తదితర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రతి హాస్టల్‌కు హెల్త్ ఆఫీసర్ లేదా ఏఎన్ఎం నియమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేయాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ యశ్వంత్, కమిటీ సభ్యులు దుర్గ ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# నారాయణ స్కూల్లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**వినుకొండ మేజర్ న్యూస్:** పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సోమవారం 1, 2 తరగతుల విద్యార్థులకు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించామని ప్రిన్సిపల్ హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు ఏ.జీ.ఎం. లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి అభ్యసనలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ముఖ్యమన్నారు. స్టూడెంట్ లైట్ కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు స్నేహభావం నైపుణ్యాలు పెంపొందుతాయన్నారు విద్యార్థుల ప్రాజెక్టు ఆత్మ విశ్వాసంతో మాట్లాడిన మాటలు ఆకట్టుకున్నాయి అనంతరం విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికెట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో ఏజీఎం లక్ష్మణ్ రెడ్డి గారు, జానకిరామ్ రెడ్డి గారు, ఆర్ అండ్ డి హెడ్. వాణి, ప్రిన్సిపల్ హర్షవర్ధన్ రెడ్డి, కోఆర్డినేటర్. గౌసియా, వైస్ ప్రిన్సిపల్ రాగ సుధా, ఏ. ఓ. శ్రీనివాస్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ వక్తృత్వ పోటీల ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాలులో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ వక్తృత్వ పోటీల ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మేరా భారత్ వేదిక గా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం గా మేరా యువ భారత్ నిర్మాణానికి యువత తమ అభిప్రాయాలను జాతీయ యువ పార్లమెంట్ సదస్సులో ఎలుగెత్తి చాటిచెప్పడానికి ఈ కార్యక్రమం ఒక వేదికగా తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి ఆర్ జోత్స్నా కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ), గుంటూరు ఆధ్వర్యంలో మార్చి 4వ తారీఖు జరిగే ఈ పోటీల్లో 18 నుండి 29 సంవత్సరాల వయస్సు వారు మై భారత్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ పోటీలలో పాల్గొని జాతీయస్థాయి యూత్ పార్లమెంట్లో పాల్గొనే అవకాశాన్ని పొందవచ్చు అన్నారు. .ఈ కార్యక్రమానికి సంబంధించిన ఇతర వివరాలు మై భారత్ పోర్టల్ లో ఉంటాయన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.సంతోష్ కుమారి పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో సమన్వయకర్త డాక్టర్ గజ్జల



**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముప్పాళ్ళ మండలంలోని మాదల గ్రామంలో షేక్ గుంటూరు నాగుల్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులందరికీ ఆయన స్వయంగా ఇఫ్తార్ ను స్వయంగా వడ్డించారు. ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరించి ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇందూరి నర్సింహారెడ్డి , మారూరి జగన్మోహన్ రామలింగారెడ్డి, సహారా మౌలాలి, తోడెందుల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే

# అధికారులపై చర్యలు



మొదటి పేజీ తరువాయి

మొత్తం 497 అర్జీలు అందాయి. అందులో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 246, పోలీస్ సూపరింటెండెంట్ పి.జి.ఆర్.ఎస్ కు 165 అర్జీలు, గుంటూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో 12 అర్జీలు, తెనాలి రెవిన్యూ డివిజన్ పరిధిలో 17 అర్జీలు, గుంటూరు నగర పాలక సంస్థకు 46, మిగిలిన మున్సిపాలిటీల పరిధిలో 11 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజీఆర్ఎస్ లో ప్రజలు అందించిన అర్జీలను తొలుత సంబందిత అధికారులు పూర్తిగా పరిశీలించి పరిష్కార చర్యలకు నిర్దేశిత సమయాన్ని ఖచ్చితంగా తెలిపారన్నారు. నిబంధనల మేరకు పరిష్కారం కానీ సమస్యలను అర్జీ దారులకు అర్ధమయ్యే లా తెలిపాలన్నారు. అర్జీదారుల సమస్యలను సక్రమంగా పరిశీలించకుండా దీర్ఘకాలికంగా పరిష్కారానికి చర్యలు తీసుకొని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పీ.జీ.ఆర్.ఎస్ కు మొత్తం 350 అర్జీలు అందాయి. అందులో రెవెన్యూ శాఖ కు సంబంధించి 161 అర్జీలు, ఇతర శాఖల అర్జీలు 229 అందాయి. ప్రభుత్వం ఐ.వి.ఆర్.ఎస్ విధానంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకలపై అభిప్రాయాలను సేకరిస్తుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రజలకు సంతృప్తికర సేవలు అందించాలని సూచించారు. ఎక్కడ లోపం ఉంటే అక్కడ నుండి సానుకూల అభిప్రాయం వ్యక్తం కాదని, దీనిని దృష్టిలో పెట్టుకుని క్షేత్ర స్థాయిలో ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు. రెవిన్యూ అంశాలపై తహసీల్దార్లు మరింత శ్రద్ధ వహించాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుధ్యం, సమస్యల పరిష్కారం, సేవలు అందించడం తదితర అన్ని విభాగాలలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శంకరన్ హాలు వెలుపల వికలాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, డి.ఎం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి, జిల్లా విద్యా శాఖ అధికారి డా. షేక్ సలీం భాషా తదితరులు పాల్గొన్నారు.



## అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టితో పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి

వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 163అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరిం చడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయా లని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశిం చారు. అర్జీలను నాణ్య తగా పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించా లని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లా డాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుం డా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## 9 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేత

మొదటి పేజీ తరువాయి

జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్, ఎం. సంజయ్, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్, వి.షారోన్ బాబు, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్, ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్, బి. విజయ్ కుమార్, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్, పోలిస్ డిపార్ట్మెంట్, జే నాగేంద్ర బాబు , జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్, పోలిస్ డిపార్ట్మెంట్, సి. హెచ్ అనిల్ కుమార్, జూనియర్ ఆడిటర్, స్టేట్ ఆడిట్ , దేవరపల్లి యోగేష్, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్, ల్యబార్ డిపార్ట్మెంట్, పులి లక్ష్మయ్య, జూనియర్ ఆడిటర్, స్టేట్ ఆడిట్ లకు నియామక పత్రాలు అందజేసి విధులు అంకిత భావంతో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## సెలవు రోజుల్లోను పనిచేయనున్న జిఎంసి క్యాష్ కౌంటర్లు

మొదటి పేజీ తరువాయి

అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర ప్రజలు ఆస్తి, ఖాళీ స్థల పన్నులు నీటి పన్నులు పూర్తిగా చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. మంగళవారం హోలీ పండగ సెలవు రోజైనప్పటికీ జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంలోని క్యాష్ కౌంటర్లలో నగర పాలక సంస్థకు చెల్లించవలసిన పన్ను చెల్లించవచ్చున్నారు. అలాగే పన్ను బకాయిలపై మార్చి 1న బకాయిదారుల ఫోన్లకు మెసేజ్ లు కూడా పంపామని, ఇంకా ఏమైనా సందేహాలు ఉన్నా కాల్ సెంటర్ కి కాల్ చేసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

# మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచుతాం

మొదటి పేజీ తరువాయి

కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా పెమ్మసాని చంద్రశేఖర్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర , శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్, నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్ తో కలిసి నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల పురోగతి, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల నాణ్యత పర్యవేక్షణకు సిటిజన్ చార్టర్ ద్వారా ప్రజలను బాగస్వామ్యం చేసే విధానం అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ప్రధాన రహదారుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఇబ్బంది లేకుండా సత్వరమే పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం నగర ప్రధాన రహదారుల విస్తరణ, కాలువలు నిర్మాణ పనులు రానున్న రెండు నెలల్లో పూర్తి చేయాలని అప్పటి వరకు నూతన పనులు ప్రారంభించవద్దన్నారు. పనుల పురోగతిపై జరిగిన సమీక్షలు కేంద్రమంత్రి అధికారులకు సూచనలు ఇస్తూ శంకర్ విలాస్ ఆర్వోబి పనులు వేగవంతం చేయాలని, పెండింగ్ ల ఉన్న. భూసేకరణను పూర్తి చేయాలన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్ 3 పనులు నిర్దేశిత సమయంలో పూర్తి అయ్యేలా కాంట్రాక్టర్ల పనులు సజావుగా నిర్వహించుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీటి రిజర్వాయర్ల మరమత్తు పనులు నిర్వహించాలని, అమృత్ 2.0 మంజూరు చేసిన మంచినీటి రిజర్వాయర్ల పనులు, గోరంట్ల రిజర్వాయర్ పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

నగరపాలక సంస్థ లో పారిశుధ్య కార్మికులకు అవసరమైన గ్లౌజులు ఇతర రక్షణ సామగ్రి ని అందించాలన్నారు. మే చివరినాటికి ప్రధాన, అంతర్గత డ్రైయిన్లు క్లీనింగ్ పూర్తి చేయాలన్నారు. నగరంలోని రహదారులపై పాట్ హోల్స్ మరమ్మత్తులు నిరంతరం నిర్వహించాలన్నారు. వీధి కుక్కలకు వాక్సినేషన్ తో పాటు, ఎబిసి ఆపరేషన్లు ప్రస్తుతం సిద్ధం చేస్తున్న సెంటరుతో పాటు, మరో రెండు సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,



**చెరువులను పీపీపీ విధానంలో అభివృద్ధికి చర్యలు...**

పీవీకే నాయుడు మార్కెట్, మానస సరోవరం, నల్లపాడు చెరువు పీపీపీ విధానంలో అభివృద్ధికి ఎపిటీఐసీఓ అధికారులు వెంటనే డిపిఆర్ అందించాలన్నారు. నగరంలో పూర్తిస్థాయిలో పారిశుధ్య నిర్వహణతో పాటు, ఈ - ఆటో లు, ఇతర ట్రాక్టర్లు, డంపర్ బిన్‌లు అవసరం మేరకు సమకూర్చుకోవాలన్నారు. అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా పెమ్మసాని చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లో దాదాపు రూ. 400 కోట్ల విలువైన పనులను గుంటూరు పరిధిలో చేపట్టామన్నారు. అందులో ముఖ్యంగా 20 అంశాలపై సమీక్ష నిర్వహించామని, పనులు పురోగతిపై అధికారులతో సమీక్షించి మరింత వేగం పెంచుతామన్నారు. శంకర్ విలాస్ ఆర్వోబి ల్యాండ్ అక్విజేషన్ కు రాని, 20 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్ - 3 ఈ సంవత్సరం చివరకు పూర్తి చేయాలని సూచించామని, నార్ల వెంకటేశ్వరరావు ఆడిటోరియం కొన్నాళ్లుగా పనులు పెండింగ్లో ఉండగా, టెండర్ పిలిచామని, పనులు వేగవంతం జరిగేలా చర్చించడం జరిగిందన్నారు. జి ఎం సి కి బాధ్యతలు నూతనంగా స్వీకరించిన కమిషనర్ మయూర్ అశోక్ చాలా ఫాస్ట్ గా పనులు పూర్తయ్యేలా చూస్తున్నారని ప్రశంసించారు. పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న కార్పొరేషన్ పనులపై చర్చించామన్నారు. ఏవైతే ఆగిన పనులు ఉన్నాయో వాటన్నింటినీ త్వరగా పూర్తిచేయాలని అధికారులకు తెలిపామన్నారు. పీవీకే నాయుడు మార్కెట్, నార్ల ఆడిటోరియం, కుక్కల బెడద వంటి పెండింగ్ సమస్యలపై దృష్టి పెట్టాలని తెలిపామన్నారు.

● నగరపాల సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ శంకర విలాస్ ఆర్ఓబికి పెండింగ్ లో ఉన్న భూసేకరణకు షాపు యజమాను సహకరించి నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం భూములు ఇచ్చినవారికి మెరుగైన పరిహారం అందిస్తున్నామన్నారు. నగరంలో పర్యాటక అభివృద్ధికి దీర్ఘకాలికంగా అభివృద్ధికి నోచుకోని మానవ సరోవరం పీపీపీ పద్ధతిలో అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో నగరం నుంచి జాతీయ రహదారికి అనుసంధాన రహదారులను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరంలో అభివృద్ధి పనులు పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లకు సకాలంలో విధులు మంజూరు చేస్తున్నామని, నగరంలో జరిగిన రూ. 400 కోట్ల పనులలో ఇప్పటికే దాదాపు రూ. 310 కోట్లు చెల్లించారని, మిగిలిన నగదును దశలవారీగా చెల్లిస్తున్నారన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కేంద్రమంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ప్రజాప్రతినిధులు సూచనలు పరిగణనలోకి తీసుకుని మరింత మెరుగైన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, ఆర్డీవో శ్రీనివాసులు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, నగరపాలక సంస్థ ఎస్ఈ జి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ శ్రీనివాసు, ఆర్ అండ్ బీ, మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల్లో లోపాలు సహించేది లేదు

## – నగర కమిషనర్ మయూర్ అశోక్ స్పష్టీకరణ



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేదని, ఎక్కడైనా సిబ్బంది, అధికారులు, సచివాలయ సెక్రెటరీలు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. సోమవారం ముత్యాలరెడ్డి నగర్, వికాస్ నగర్, జేకేసీ రోడ్, మ్యాంగో స్ట్రీట్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్దేశిత 'పిన్ పాయింట్ ప్రోగ్రాం' లేకుండా విధుల్లో ఉన్న 112వ వార్డు శానిటేషన్ కార్యదర్శిపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించిన సదరు కార్యదర్శికి తక్షణమే షోకాజ్ నోటీసు జారీ చేయాలని సిఎంఓహెచ్ ని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన అనంతరం అధికారులకు కీలక సూచనలు చేశారు.ప్రతి సచివాలయం పరిధిలో నిర్దేశిత పిన్ పాయింట్ ప్రోగ్రాం మేరకు పారిశుద్ధ్య పనులు జరగాలని, ఎక్కడైనా పిన్ పాయింట్ మేరకు లేకుంటే సంబందిత సిబ్బందిని విధుల నుండి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. మధ్యాహ్నం సమయంలో చేపట్టే గ్యాంగ్ వర్క్ పనులు మరింత సమర్ధవంతంగా జరగాలని, విధుల్లో పారిశుద్ధ్య కార్మికుల హాజరు నూరు శాతం ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. డ్రైన్ల క్లీనింగ్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయడంతో పాటు, ఇంటింటి చెత్త సేకరణ ప్రక్రియ నూరు శాతం పక్కాగా జరిగేలా చూడాలన్నారు. పారిశుద్ధ్య మెరుగుదలలో భాగంగా నగరంలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి తక్షణమే క్లస్టర్ కంపోస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే, నగరంలోని ఖాళీ స్థలాలను గుర్తించి వెంటనే వాటిలో జీఎంసీ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, నోటీసులు ఇచ్చినా స్పందించని ఖాళీ స్థలాల యజమానులపై తక్షణమే అపరాధ రుసుం (పెనాల్టీ) విధించాలని ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. వ్యాపార సంస్థలు తప్పనిసరిగా కమర్షియల్ ఏజన్సీకే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ ఉండడానికి వీలు లేదని, ఎస్ఎస్ లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్రైన్లకు సమాంతరంగా ఉన్న త్రాగునీటి పైప్ లైన్లను గుర్తించి, వాటిని షిఫ్ట్ చేయడానికి ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, ఎస్ఎస్ సోమశేఖర్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# యూపిఎస్సి చదువుతున్న ఎస్సీ అభ్యర్థులకు ట్యాబ్‌ల పంపిణీ





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో ఉన్నత విద్యకు ప్రోత్సాహం అందించేందుకు జిల్లా పరిపాలన ముందడుగు వేసింది. కృతిక శుక్ల ఆధ్వర్యంలో పిఎంఏజెవై యాక్షన్ ప్లాన్ 2025-26 కింద యూపిఎస్సి పరీక్షలకు సన్నద్ధమవుతున్న నలుగురు ఎస్సీ అభ్యర్థులకు రూ.20,000 విలువ చేసే ట్యాబ్లులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు కూడా మెరుగైన అవకాశాలు పొందాలని ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. డిజిటల్ లెర్నింగ్ ద్వారా నాణ్యమైన అధ్యయన వనరులు అందుబా టులోకి రావడంతో సివిల్స్‌కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఇది ఎంతో ఉపయోగపడుతుం దని తెలిపారు. ట్యాబ్లుల ద్వారా ఆన్‌లైన్ క్లాసులు, మెటీరియల్, మాక్ టెస్టులు సులభంగా పొందవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అభ్యర్థులకు సూచించారు.

# శ్రీరామ నవమి శోభాయాత్ర

# ప్రచార గోడపత్రికల ఆవిష్కరణ



**గుంటూరు మేజర్ న్యూస్:** శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో వచ్చే నెల మార్చి 27వ తారీకున జరిగే 11 కిలోమీటర్లు జరిగే భవ్యమైన శ్రీరామనవమి శోభాయాత్ర సాయంత్రం 4గంటలకు పాత గుంటూరు మణి హోటల్ సెంటర్ దగ్గర ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర నుండి ప్రారంభమై గోరంట్ల వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర ముగుస్తుందని నిర్వాహక సభ్యులు తెలిపారు దానికి సంబందిశీచి ప్రచార గోడపత్రికలు ఆవిష్కరణ జరిగింది, హిందూ ధర్మ ఆచారశీ ప్రకారం ఉదయం ప్రతి హిందూ కుటుంబం తమ ఇళ్లల్లో కళ్యాణ పూజాది కార్యక్రమాలు ముగించుకొని సాయంత్రం కుటుంబ సమేతంగా ఈ శోభాయాత్రలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరపత్ర ఆవిష్కరణకు ముఖ్య అతిథిలుగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న యువత శ్రీరాముని మార్గంలో నడవాలని, పాపం ఎంత బలంగా ఉన్న అంతిమ విజయం సత్యానిదేనని, నాడు శ్రీరామచంద్రులు చెప్పిన మాటను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరి యాదవ్, ఉపాధ్యక్షులు సాదు రామకృష్ణ, మాజీ కార్పొరేటర్ నేరళ్ళ మాధవరావు, మిర్చి యార్డ్ వైస్ చైర్మన్ కొనేకళ్ళ సత్యం, జీఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఈరంటీ వరప్రసాద్, దేసు సత్యనారాయణ, యడ్ల నాగామల్లేశ్వరరావు, ప్రముఖ న్యాయవాదులు హరిహర రాయల్, బండి లక్ష్మణ్ , శ్రీరామ్ ఉత్సవ సమితి శోభాయాత్ర నిర్వహణ కమిటీ అధ్యక్షులు అంకరాజు శశాంక్ శర్మ, ఉపాధ్యక్షులు భూపతి ఈశ్వర్, ప్రధాన కార్యదర్శులు యక్కాల సాయి, యడ్ల హిమగిరి, కోశాధికారులు – రామరాజు త్రికోటేశ్వరరావు ఇమ్మడి శ్రీనివాస్, కంచిబొట్ల హర్షవర్ధన్ శాస్త్రి, తూనుగుంట్ల రాజేష్,లక్ష్మిరామానుజదాసి, గోపి, యశ్వంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆత్మస్థైర్యంతో

# పరీక్షలు రాయండి

### పదవ తరగతి విద్యార్థులతో ఎమ్మెల్యే కన్నా

**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని, మంచి ఫలితాలు సాధించాలని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని బొల్లవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదో తరగతి విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. ఎలా చదువుతున్నారు,పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదిమంది విద్యార్థులకు ఉపాధ్యాయులు అందించిన పరీక్ష ప్యాడులు, పెన్నులు, పౌచులను ఆయన అందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నగేష్,ఎంపీడీవో రత్నం, మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, సర్పంచ్ మద్దిగం పూజిత రెడ్డి,నాయకులు రామిరెడ్డి, సిరిగిరి గోపాలరావు, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయ రాయిలు సుజాత,ఉపాధ్యాయులు భానుమూర్తి, గ్రామ నాయకులు కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు మరియు ఇతర శాఖల సిబ్బంది ఉన్నారు.



# మాచవరం ముస్లింల ఖబర్‌స్తాన్‌కు రూ.20 లక్షల మంజూరు

### వైస్ చైర్మన్ అబ్దుల్లా

**మాచవరం మేజర్ న్యూస్:** మాచవరం, గురజాల నియోజకవర్గం మాచవరం ఖబరస్తాన్ ప్రహరీ గోడకు రూ.20 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గురజాల నియోజకవర్గంలోని మాచవరం గ్రామ ఖబరస్తాన్ (కబర్ స్థాన్) ప్రహరీ గోడ నిర్మాణం కొరకు స్థానిక ముస్లిం సోదరులు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కేవలం వారంలోపే రూ.20 లక్షల నిధులను మంజూరు చేయడం విశేషంగా నిలిచింది అని ఆయన అన్నారు. మాచవరం టిడిపిగ్రామ పార్టీ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్లా మాట్లాడుతూ నియోజకవర్గంలో ముస్లింల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పలు కార్యక్రమాలు చేపట్టారు అని ఆయన అన్నారు ముఖ్యంగా హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందజేయడం రాష్ట్రం మాత్రమే కాక దేశవ్యాప్తంగా కూడా అరుదైన నిర్ణయంగా ప్రశంసలు పొందుతోంది అని, మసీదులు, ఈద్గాలు, మదరసాలకు నిధులు కేటాయించడం ద్వారా మైనార్టీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు అని ఆయన అన్నారు.ముస్లిం మైనార్టీ సమాజం పట్ల ప్రత్యేక గౌరవం, ప్రేమ, నిబద్ధతతో ముందుకు సాగుతున్న ప్రజాహిత నాయకుడిగా ఆయన నిలుస్తున్నారు. ఈ సందర్భంగా మాచవరం ముస్లిం సోదరులు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే య రపతినేని కలిసిన వారిలో బైక్ మెకానిక్ షేక్ సుభాని, షేక్ సైద, సయ్యద్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ అమ్మవారి హుండీ ఆదాయం రూ.21,17,900



**దుర్గి మేజర్ న్యూస్ :** దుర్గి మండల పరిధిలోని అడిగొప్పల గ్రామంలో ఉన్న శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకలు, ముడుపుల ను హుండీలో నుంచి లెక్కించారు. దేవాలయ వ్యవస్థా పక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, దేవాదాయశాఖ సత్తెనపల్లి ఇన్స్పెక్టర్ వి.లీలావతి పర్యవేక్షణలో ఈ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం సిబ్బంది, భక్తుల సమక్షంలో 47 రోజుల కాలానికి సంబంధించిన హుండీ ఆదాయాన్ని లెక్కించగా మొత్తం రూ.21,17,900 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ కె. ఆదిశేష నాయుడు తెలిపారు.అమ్మవారి అనుగ్రహంతో భక్తులు విశేషంగా తరలివచ్చి తమ కానుకలు సమర్పిస్తున్నారని, ఈ ఆదాయం ఆలయ అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు వినియోగించబడుతుందని దేవస్థాన అధికారులు వెల్లడించారు.


## స్నేహ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోలా కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు



**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల పట్టణానికి చెందినటువంటి స్నేహ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు అందుల ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు, జిల్లా ఉత్తమ యూత్ అవార్డు గ్రహీత కోలా కోటేశ్వరరావు 51వ జన్మదిన వేడుకలను ఆనీ గ్రేస్ వృద్ధుల ఆశ్రమం నందు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గురజాల స్నేహ యూత్ ప్రెసిడెంట్ కోలా కోటేశ్వరావు మీద అభిమానముతో స్నేహ యూత్. అసోసియేషన్ సభ్యులు ఏర్పాటుచేసి వృద్ధులకు, అనాధలకు, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగ ఆశ్రమం వ్యవస్థాపకులు చింతకాయల యేసయ్య మాట్లాడుతూ కోలా కోటేశ్వరరావు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని అదే విధంగ క్రీడలలో విద్యారంగంలో ప్రథమ స్థానంలో నిలిచినటువంటి విద్యార్థిని విద్యార్థులకు తన సొంత ఖర్చులతో బహుమతులను ఆర్థిక సహాయము చేస్తూ ఉంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహయూత్ కార్యదర్శి బి శ్రీనివాసరావు, బండి రవి, గౌస్, అనిల్ కుమార్, బండి సుబ్రహ్మణ్యం, పాండురంగారావు, కోటేశ్వరరావు, భరత్, శ్రీరామ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను అన్ని విధాలుగా ఆదుకుంటాం..!

– ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలను కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అంగన్వా డీలకు జీతాలు పెంచి, ఆర్థిక భరోసా ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతోందన్నారు. అలానే కూటమి ప్రభుత్వంలో 56 వేల మొబైల్ ఫోన్ల పంపిణీ చేసి, పని భారాన్ని తగ్గించమన్నారు. అంగన్వాడీ సిబ్బంది డిమాండ్ చేస్తున్న 10 డిమాండ్లలో ఇప్పటికే తొమ్మిది కోర్కెలను కూటమి ప్రభుత్వం పరిష్కరించిందన్నారు. మిగిలిన డిమాండ్లపై ప్రభుత్వం సమగ్రంగా పరిశీలన చేస్తుందని తెలిపారు. గతంలో 40 రోజులు ధర్నా చేసినా... జగన్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోలేదని, చంద్రబాబు నాయకత్వంలో అంగన్వాడీల సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తామన్నారు. అంతేకాక అంగన్వాడీల సమస్యలపై అసెంబ్లీలో చర్చించి, త్వరలో సరైన నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

## స్కూల్ అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నరేంద్ర కుమార్



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామంలో గల జడ్పీ హై స్కూల్– 2 నూతన అదనపు తరగతి గదుల నిర్మాణానికి పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ, హై స్కూల్లో నూతన అదనపు తరగతి గదుల నిర్మాణానికి దాతలు కొల్లూరు. వీర రాఘవయ్య 63,00000/- రు ఆర్థిక సహాయాన్ని ప్రకటించటం గర్వం గా ఉంది అన్నారు. తాను చదువుకున్నటువంటి స్కూల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం 63 లక్షల రూపాయలు తన వంతుగా ఆర్థిక సహాయం చేసినటువంటి పూర్వ విద్యార్థి, ప్రస్తుత తమిళనాడు రాష్ట్ర ప్రస్తుత ఐఏఎస్ అధికారి కొల్లూరి వీరరాఘవయ్య నా/శీ వెంకటేశ్వర్లు అన్నారు. నేటి సమాజంలో కన్న భూమిని, కన్నా తల్లిదండ్రులని మర్చిపోతున్న తరుణంలో తాను చదువుకున్నటువంటి స్కూల్ నిర్మాణం కోసం తన వంతు సహాయంగా 63 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసినటువంటి వీర రాఘవయ్య కు మా తరపున, గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త, ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వడ్రాణం మార్కండేయ బాబు దాత తల్లిదండ్రులు కొల్లూరి వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, పొన్నూరు నియోజకవర్గ ఎలక్షన్ పోల్ మేనేజ్మెంట్ కో ఆర్డినేటర్ మాదాల. వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబురావు, గుంటూరు పార్లమెంట్ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పంచాయతీ డిఇ శ్రీనివాస రావు, ఎంపీడీఓ గుమ్మడి. చంద్రశేఖర రావు, ఎంఈఓ విజయ భాస్కర్, పంచాయతీ ఎ ఇ మదన్ మోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ నాగేశ్వరరావు, ఏపీఎం జోజి బాబు, యువత అధ్యక్షులు మొవ్వ వెంకట కృష్ణ,మండల మైనార్టీ అధ్యక్షులు పఠాన్ బాషా, మండల బీసీ కమిటి కార్యదర్శి యలవర్తి వీరయ్య, పార్టీ అధ్యక్షులు చిలమకూరి వెంకటేశ్వర రావు, జనసేన పార్టీ అధ్యక్షులు అంబల శివరామకృష్ణ, నీటి సంఘం అధ్యక్షులు సూరిశెట్టి రామయ్య, స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ పాముల పాటి నదిని, అల్ల శివయ్య, సుధా కాళిదాసు, దోనె రాంబాబు, ఆలూరు సుబ్బారావు, వలి, సురేంద్ర, బచ్చు ఉమా మహేశ్వర రావు, ఊరిటి సుబ్బారావు, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అరుణాచలంలో భక్తులకు అన్నదానం



**గురజాల మేజర్ న్యూస్ :** స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అరుణాచలంలో భక్తులకు అన్నదానం గురజాలపట్టణానికి చెందిన స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పవిత్రమైన పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 2వ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో గిరి ప్రదక్షిణ చేసే భక్తులు, సాధువులకు అన్నదానకార్యక్రమం జరిగింది. దాతల సహకారంతో ఆలయ దక్షిణ ద్వారం సమీపంలోని కామాక్షి అమ్మవారి ఆలయం వద్ద దాదాపు 5000 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా స్మైల్ ఫౌండేషన్ చైర్మన్ గుండా కాశీ విశ్వనాథం మాట్లాడుతూ తమ స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ చేయు భక్తులు,సాధువులకు ప్రతినెల పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. కావున స్వామివారిని దర్శించేందుకు విచ్చేసే భక్తులు ఈ అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. అదేవిధంగా ఈ అన్నదాన కార్యక్రమానికి మానవతాదృక్పథం, భక్తిభావంతో దాతలు కూడా విస్తృతంగా సహకరించాలని ఆయన కోరారు. ఈ అన్నదానికి కార్యక్రమానికి, గురజాల వాస్తవ్యులు ఏచూరి మురళీకృష్ణ, కావూరి, శంకర్ జవ్వాజి గణపతి, మన్యం ప్రదీప్, పాల్వాయి సుబ్బారెడ్డి, పెదకొండూరు వాస్తవ్యులు మొలబంటి కుమారి, ఆర్థిక సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎఎ కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ సభ్యులు కొలసాని అనురాధ, కొప్పురావూరి సతీష్, బండి రవి, సేవాదళం సభ్యులు పాల్గొని సేవలందించారు.

## దివంగత నేత డాక్టర్ కోడెల విగ్రహావిష్కరణ





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** పల్నాడు గడ్డపై అభివృద్ధి ప్రదాతగా, పేదల పెన్నిధిగా చెరగని ముద్ర వేసిన మాజీ స్పీకర్, దివంగత నేత స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు సేవలు చిరస్మరణీయమని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు కొనియాడారు. పెట్రుపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు విగ్రహాన్ని విశిష్ట అతిథిగా పాల్గొని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ పల్నాడు పులి గా పేరుగాంచిన కోడెల ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని గుర్తుచేశారు. ఒక వైద్యుడిగా వృత్తి పట్ల నిబద్ధత, రాజకీయ నాయకుడిగా ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న తపన నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.

### నియోజకవర్గం అభివృద్ధిలో కోడెల పాత్ర మరువలేనిది.. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



నరసరావుపేట నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడంలో కోడెల పాత్ర మరువలేనిదని, ఆయన చూపిన బాటలోనే తాము కూడా పయనిస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. గ్రామంలో కోడెల విగ్రహాన్ని, బొల్లు రామయ్య విగ్రహాలను ఏర్పాటు చేసి, ఆయన స్మృతిని చాటుకున్న పెట్రుపాలెం గ్రామస్తులను, అభిమానులను ఆయన ప్రత్యేకంగా అభినం దించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోడెల శివరాం జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు జాన్ సైదా స్థానిక నాయ కులు, పార్టీ కార్యకర్తలు, కోడెల అభిమా నులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన నివాళులర్పించారు.

## చంద్రగ్రహణం సందర్భంగా శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవస్థానం తాత్కాలికంగా మూసివేత



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండలం అడిగోప్పల గ్రామంలో వేంచేసియున్న నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవస్థానం చంద్రగ్రహణం సందర్భంగా తాత్కాలికంగా మూసివేయబడనుంది. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ పూర్ణిమ మంగళవారము న కేతు గ్రస్త గ్రస్తోదయ సంపూర్ణ చంద్రగ్రహణం సంభవించనున్న నేపథ్యంలో, ఆలయాన్ని మంగళవారం ఉదయం 8:00 గంటల నుండి మూసివేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం సంప్రోక్షణ దేవాలయ శుద్ధి కార్యక్రమం నిర్వహించిన అనంతరం యథావిధిగా అమ్మవారి దర్శనాలు పునఃప్రారంభమవుతాయని వెల్లడించారు. ఈ విషయాన్ని భక్తులకు తెలియజేస్తూ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు, ఆలయ సహాయ కమిషనర్ & కార్యనిర్వహణాధికారి కె. ఆదిశేష నాయుడు ప్రకటన విడుదల చేశారు. భక్తులు ఈ మార్పులను గమనించి సహకరించాలని ఆలయ అధికారులు కోరారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కమిటీ సమావేశం




**వినుకొండ మేజర్ న్యూస్ :** శివయ్య భవన్‌లో మహంకాళి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉలవలపూడి రాము మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పై నిరంతరం సిపిఐ పార్టీ పనిచేస్తుంది. ప్రజా పోరాటాల నిర్వహించడం కోసం ఇంటింటికి సిపిఐ పేరుతో నిధి వసూలు చేయాలని రాష్ట్ర పార్టీ సమితి పిలుపు మేరకు ఆ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పట్టణంలోని ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రిని నిర్మించాలని కోరుతూ దశల వారి పోరాటాలు చేస్తామని, విద్యార్థులు ఉన్నత విద్యా కోసం గుంటూరు, విజయవాడ ప్రాంతాలకు వెళ్ళుతున్నారని పట్టణంలో అగ్రికల్చర్, వెటర్నరీ,నర్సింగ్ కళాశాలఏర్పాటు చేయాలని, ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ అర్జీలు, సామాజిక పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ మార్చి 16వ తేదీ నుండి 24వ తేది వరకు అర్జీలు రాయించి ఈ నెల 24వ తేదీన మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని, శివయ్య స్థూపం చుట్టూ గార్డెన్ నిర్వహించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ గారిని కలిసి కోరుతామని తెలిపారు. వినుకొండలో ఉపాధి లేక బెంగుళూరు. హైదరాబాద్ లాంటి దూరప్రాంతాలకు వలసలు పోతున్నారని 2000 సంవత్సరం ముందు ఉన్న ఉపాధి కూడా ఇప్పుడు లేకుండా పోయిందని గతంలో బండ్ల మోటు లో సీసపు గనులు ఉండేదని అదే విధంగా బొల్లాపల్లి మండలం లో పలకల క్వారీలు వినుకొండలో పలకల ఫ్యాక్టరీలు. దాల్ మిల్లు ఉండటం ద్వారా 15000 మందికి పైగా వినుకొండలో ఉపాధి దొరికేదని అవన్నీ కూడా ప్రభుత్వం నిలిపి వేసిందని. దాల్ మిల్ ఉంటే కేవలం పేపర్ల పైన టెండర్లు వేసుకోవటం పేపర్లపైనే అంత జరిగి పోతుంది కనుక వినుకొండలో పరిశ్రమలు ఏర్పాటు చేసి వినుకొండ ప్రజలకు ఉపాధి చూపించాలని కనీసం 10,000 మందికి ఉపాధి దొరికే విధంగా చూడాలని ఈ కమిటీ నిర్ణయం తీసుకుంది దసలవారీగా పోరాటం చేయాలని అఖిలపక్ష సమావేశాలు నిర్వహించాలని ఇండస్ట్రియల్ వచ్చేవరకు పోరాటం. వార్డుల్లో ఉన్న ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి యొక్క పరిష్కారాలు అయ్యేవరకు రోజువారీగా పోరాటం చేయాలని కమిటీ నిర్ణయించింది. నిరంతరం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ పనిచేస్తుంది రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మండలం కార్యదర్శి కొప్పురపు మల్లికార్జునరావు, సిపిఐ పట్టణ కార్యవర్గ నాయకులు కిషోర్, సారమ్మ, చీరాల ఆంజనేయులు, తోటనరసింహ రావు, నర్రావెంకటరత్నం, అలుగులశ్రీనివాసరావు, నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సైనిక్ స్కూల్‌కు ఎంపికైన గీతమ్స్ విద్యార్థులు



**వినుకొండ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలోనే ప్రథమ ర్యాంకు సాధించిన గీతమ్స్ విద్యార్థి వినుకొండ స్థానిక సిద్ధార్థ నగర్ లోని గీతమ్స్ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు నేషనల్ సైనిక్ స్కూల్స్ ప్రవేశానికి ఎంపిక వారి సత్తా చాటారు. జనవరి 18న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలు గీతమ్స్ విద్యార్థులు పరీక్ష రాయగా ఫిబ్రవరి 28న వెలువడిన ఫలితాలలో ఓపెన్ కేటగిరీలో డివి ప్రభంజన్, వై జాహ్నవి, ఎస్కే నేహాల్, టి. వీర మహేంద్ర, జి. నిహాల్ శివ సాయి, ఎం సాత్విక్ రెడ్డి అనే విద్యార్థులు అర్హత సాధించారు. వీరిలో బీవీ ప్రభంజన్ 265 మార్కులతో పల్నాడు జిల్లాలోనే మొదటి ర్యాంకును ఆల్ ఇండియా లెవెల్ లో డి 893 వ ర్యాంకును పొంది తన ప్రతిభను, కనబరిచాడు. ఈ సందర్భంగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు నేషనల్ స్థాయి పరీక్షకు ఎంపిక అవడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు ప్రిన్సిపల్ కృష్ణవేణి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి పోటీ పరీక్షలకు సిద్ధం చేయిస్తామని, ఇంకా అనేక పోటీ పరీక్షల్లో రాణించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కెవి పిఎస్ కరపత్రం ఆవిష్కరణ



**తాడేపల్లి మేజర్ న్యూస్ :** దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఈనెల 5వ తేదీ గుంటూరు యుటిఎఫ్ కార్యాలయంలో జరిగే సెమినార్ను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం తాడేపల్లి మేక అమరా రెడ్డి భవన్లో కెవిపిఎస్ ముద్రించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా నాయకులు జొన్నకూటి నవీన్ ప్రకాష్, బురగా వెంకటేశ్వర్ లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం అనుచూచిత కులాల (ఎస్ సి) హోదా అనేది చారిత్రక సామాజిక వివక్షకు గురైన గురైన వారికి రక్షణ కవచం లాంటిదని తెలిపారు. 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు మేరకు కేవలం హిందూ, సిక్కు (1956) బౌద్ధ (1990) మతాలకు మాత్రమే ఈ హోదాను పరిమితం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా చేయడం ద్వారా రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను, ఆర్టికల్ 14, 15 లకు విరుద్ధమని పేర్కొన్నారు. మతం మారినంత మాత్రాన దళితులు ఎదుర్కొంటున్న సామాజిక వివక్ష, వెలివేత లాంటి దుర్చర్యలు నేటికీ కొనసాగడం పట్ల ఆవేదన వెలిబుచ్చారు. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సుల ప్రకారం, మతంతో సంబంధం లేకుండా దళితులందరికీ ఎస్సీ హోదా కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. గతంలో జరిగిన చారిత్రక అన్యాయాన్ని ఇప్పుడే నా సరిదిద్దాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. పై డిమాండ్ల సాధన కోసం జరిగే ఈ సెమినార్ లో దళిత క్రైస్తవ సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పై భరణబాస్, కె మేరీ, నీరుడు దుర్గారావు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల అభివృద్ధితోనే ప్రగతి సాధ్యం..!

### - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**మాచర్ల మేజర్ న్యూస్ :** మౌలిక వసతుల అభివృద్ధితోనే ప్రగతి సాధ్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పట్టణంలోని 8,9,10,11 వార్డుల నందు దాదాపు రూ. 2 కోట్ల 50 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే జూలకంటి సోమవారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను, మురుగు నీటి ప్రవాహానికి అడ్డుగా మారిన డ్రైన్ల ఆక్రమణలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.



వినాయకుని గుట్ట, ఎరుకల, సెరిల్ కాలనీలు, ఎర్రగడ్డ, రోప్ లైన్ వంటి ప్రాంతాలను గడిచిన రెండు దశాబ్దాలుగా పట్టించుకున్న నాథుడు లేరని, కూటమి ప్రభుత్వంలో నేడు మౌళిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామన్నారు. కుప్పంతో సమానంగా నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు సహకారంతో సర్వతోముఖాభివృద్ధితో మాచర్ల దుసుకుపోతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరెమండ్ల తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొన్న అంబటి మురళీకృష్ణ



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు మండలం ఆరెమండ్ల గ్రామంలో వేం చేసి ఉన్న భక్తుల కొంగు బంగారమైన శ్రీ ఆది పరాశక్తి అరెమండ్లమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల్లో శుభ్రతపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం

### - ఎంటిఎంసి డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్



**తాడేపల్లి మేజర్ న్యూస్ :** ప్రజల్లో శుభ్రతపై శాశ్వత అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని ఎంటిఎంసి డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. సోమవారం తాడేపల్లి మహానాడు, మణిపాల్ సెంటర్ లో స్వచ్ఛ మంగళగిరి 2.0 పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజల సహకారం ఉంటే మంగళగిరితాడేపల్లి కార్పొరేషన్ రాష్ట్రంలోనే అత్యంత పరిశుభ్ర పట్టణంగా నిలుస్తుందని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, జనసేన పార్టీ అంబటి తిరుపతిరావు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడంలో బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు తన కర్తవ్యంగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గుంటూరు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దొంతిరెడ్డి సాంబిరెడ్డి, టీడీపీ తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, షేక్ సలాం, మాల్యాద్రి రెడ్డి, వెంకట్ రెడ్డి, పి.నారాయణ, దోనకొండయ్య, నాగిడి శ్యామ్, గంథం సురేష్, కోయ్యగూర మల్లేశ్వర రావు, పుడి రమణ, బాబ్జీ, ఆడపా నరేష్, హేమ, కోసరాజు శైలజ, అన్నెం కుసుమ, సి హెచ్ పుష్పలత, పి. కృష్ణవేణి ఆర్.సిరిపొరెడ్డి,బిజెపి నాయకులు వల్లభపూరపు గిరినాగకృష్ణ, అప్పరు రామాంజనేయులు, రాజారపు రామాంజనేయుల, రాజారపు నాగార్జున, కళ్లకుంట ఎలమంద, ఎంటిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ద్వారా సామాజిక సేవలు



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమసుందరం కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో మొదటి సంవత్సరం బి ఎస్ సి చదువుతున్న రావూరి చరణ్ సాయి మణికంఠ, చలపాక జయరాం విద్యార్థులు ఫిబ్రవరి 26 నుండి 28 వరకు ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కోటప్పకొండ దగ్గర జరిగిన రాష్ట్ర స్థాయి యూత్ రెడ్ క్రాస్ స్టడీ కమ్ ట్రైనింగ్ క్యాంప్ లో శిక్షణ పొందివచ్చారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి గారు పేర్కొన్నారు. శిక్షణ పొందిన రెడ్ క్రాస్ విద్యార్థులు మాట్లాడుతూ ప్రతి రోజు యోగ, రెడ్ క్రాస్ విలువలు, రక్తదానం అవగాహన గురించి, మత్తుపదార్థాలు ఉపయోగిస్తే జరిగే నష్టాల గురించి, రోడ్డు ప్రమాదాలు ఎలా అరికట్టాలో, రోడ్డుపై నడిచేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, సి పి ఆర్ లో శిక్షణ, కెరీర్ డెవలెప్మెంట్ గురించి, డిజాస్టర్ మేనేజ్మెంట్ గురించి, ప్రకృతి పరిరక్షణ గురించి, జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకునే మార్గాల గురించి, మానవీయ విలువలు మొదలైన అంశాల గురుంచి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ ద్వారా సామాజిక సేవలు చేయడం ఎంతో ఆనందాన్ని కలిగించే విషయమని చెప్పారు. శిక్షణ పొందిన కళాశాల రెడ్ క్రాస్ వాలెంటీర్స్ ని సెక్రటరీ, కరస్పాండెంట్ కె వి బ్రహ్మం, గుంటూరు జిల్లా జాతీయ సేవా పథకం నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్ లు అభినందనలు తెలియచేశారు.

## ఆక్రమణల విషయంలో వెనుకంజ వేయని సిఐ ప్రభాకర్



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఆక్రమణలు తొలగింపుకు శ్రీకారం చుట్టిన అధికారులు పట్టణంలోని అన్ని ప్రధాన రహదారుల వెంట ఆక్రమ నిర్మాణాలు ఏవరికి వారు స్వచ్ఛందగా తొలగించాలని ఆదేశాలు వినుకొండ పట్టణంలోని ప్రధాన రహదారులైన నరసరావుపేట రోడ్డు, పల్నాడు, మార్కాపురం రోడ్డు, కొత్తపేట, సురేష్ మహల్ రహదారుల్లో ఆక్రమ నిర్మాణాలు పెరిగి ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగింది. ఆక్రమణ దారులు ప్రభుత్వ స్థలాలను యదేచ్ఛగా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు స్పందించడం లేదని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అదే విధంగా శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో కూడ సభ్యులు అధికారులను ప్రశ్నించటం, ప్రతి పక్ష నాయకుల విమర్శలతో, సోమవారం మున్సిపల్ అధికారులు ఆక్రమణలు తొలగింపుకు శ్రీకారం చుట్టారు. సోమవారం ఉదయం మున్సిపల్ అధికారులు, పోలిస్ అధికారులు, సిబ్బంది బందోబస్తు సమక్షంలో శివయ్య స్థూపం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు కొంతమేరకు ఆక్రమణలు తొలగింపు చేపట్టారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రధాన రహదారుల వెంట నిర్మించిన ఆక్రమణలను, స్వచ్ఛందగా ఆక్రమణ దారులు తొలగించాలని లేకుంటే... తామే అక్రమ నిర్మాణాలు తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు.

# మిషన్ శక్తి వన్ స్టాప్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ అధ్వర్యంలో నడుపుతాడుతున్న మిషన్ శక్తి వన్ స్టాప్ సెంటుకు సంబందించిన మహిళలు, పిల్లలకు అత్యవసర సేవల వాహా నాన్ని సోమవారం నరసరావుపేట పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయములో జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ సేవల కొరకు సంప్రదించవలసిన టోల్ ఫ్రీ నెంబర్ 181, 1098. అపదలో ఉన్న మహిళలకు అత్యవసర పరిస్థితుతిలో ఉన్నప్పుడు రెస్క్యు చేసి హాస్పిటల్ కి తీసుకు వెళ్ళుడానికి, ఆమెను సురక్షితంగా ఉండే స్థల మునకు చేర్చి బారితురాలికి మెరుగ్గైన సేవలు అందిచడం కొరకు ఈ వాహనం ఎంతగానో ఉపయోగపడుతుంది అని జిల్లా మహిళాభి వృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ అధికారిని యం. ఉమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ శక్తి ఆర్డినేటర్, స్న వన్ స్టాప్ సెంటర్ సెంటర్ ఏమ్మినిస్ట్రేవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి అనుబంధ విభాగాల కమిటీ ఏర్పాటు



**పొన్నూరు మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు పొన్నూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీ కృష్ణ సూచనలు మేరకు వైయస్సార్సీపి సీనియర్ నాయకులు షేక్ నాజర్ ఆధ్వర్యంలో 19వ" వార్డు కు సంబంధించిన వార్డు అధ్యక్షులు అన్ని అనుబంధ విభాగాల కమిటీలు ఏర్పాటు చేయటం జరిగినది. కమిటీలను డిజిటలైజేషన్ చేయూట కొరకు వార్డు ముఖ్య నాయకులు అందరూ కలిసి, కమిటీల లిస్టును పట్టణ కమిటీ వారికి పత్రాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నూరు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బోయిన. నాగరాజు, మాజీ కౌన్సిలర్ ముక్కాల విజయ్ బాబు, వార్డు అధ్యక్షులు అబ్రహం రాజశేఖర్ పొన్నూరు పట్టణ యువజన (కాపు) నాయకుడు బండారు. నాగరాజు మిగతా అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# చంద్రగ్రహణం సందర్భంగా బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయం మూసివేత



**మాచవరం మేజర్ న్యూస్ :** చంద్రగ్రహణం సందర్భంగా మాచవరం మండలం మొర్జంపాడు సమీపంలోని బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయం మూసివేస్తున్నట్లు ఆలయ పూజారులు సోమవారం తెలిపారు చంద్రగ్రహణం మధ్యాహ్నం నుంచి ప్రారంభమవుతుందని దీని కారణంగా ఆలయ ద్వారాలు మూడో తేదీ ఉదయం 6 గంటల నుండి నాలుగో తేదీ ఉదయం 8 గంటల వరకు మూసి వేయబడుతుందన్నారు. గ్రహణం ముగిసిన తర్వాత ఆలయాన్ని శుద్ధిచేసి అభిషేకాల అనంతరం భక్తులకు సాధారణ దర్శనాలకు కల్పిస్తామని ఆలయ అర్చకులు తెలిపారు.

# మార్చి 15 కల్లా నూటికి నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

**– డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్**



**మాచవరం మేజర్ న్యూస్ :** మార్చి 15వ తేదీ కల్లా అన్ని గ్రామాల్లో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు నూటికి నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని మాచవరం మండలం డిప్యూటీ ఎంపీడీవో వై ప్రసాద్ ఆదేశించారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని పిన్నెల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటి పన్ను వసూలు కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మీ గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగాలంటే ప్రతి ఒక్కరు తమ ఇంటి పన్ను తప్పనిసరిగా చెల్లించాలన్నారు మాచవరం ఎంపీడీవో సూచన మేరకు రోజుకు 25 అసెస్మెంట్ తగ్గకుండా ఇంటి పన్ను వసూలు చేయాలని సంబంధిత అధికారులను కోరారు ప్రతిరోజు ఒక గ్రామాన్ని తప్పనిసరిగా పర్యవేక్షిస్తారని డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ అన్నారు.

# గంజాయి నిర్మూలనే లక్ష్యంగా సామూహిక తనిఖీలు : డీఎస్పీ జనార్ధనరావు





**తెనాలి మేజర్ న్యూస్ :** తెనాలి పట్టణాన్ని గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడంతో పాటు, అసాంఘిక శక్తులను అణచివేయడానికి కార్డెన్ సెర్చ్ పేరుతో సామూహిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ జనార్ధనరావు స్పష్టం చేశారు. స్థానిక 23 వ వార్డు లోని రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్ లలో సోమవారం తెల్లవారుజామున డీఎస్పీ సారధ్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సరైన పత్రాలు లేని 60 మోటార్ బైకులు, 5 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ జనార్ధన్ రావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు తెనాలి ప్రాంతంలో గంజాయి రహిత ప్రాంతం గా చేయడానికి సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు, అందులో భాగంగా సోమవారం రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్న సరఫరా చేస్తున్న తమ సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. త్రీ టౌన్ సీఐ సాంబశివరావు మాట్లాడుతూ గతంలో గంజాయి కేసులు ఎక్కువగా నమోదు అయ్యేవని చాలా వరకు కట్టడి చేయడం జరిగిందని గంజాయి విక్రయించిన రవాణా చేసినా కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయికి యువత అలవాటు పడితే తల్లిదండ్రులకు సైతం ఎదురు తిరగడం, దొంగతనాలకు పాల్పడటం అసాంఘిక కార్యక్రమాలకు అలవాటు పడటం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో త్వరలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, మోటారు వాహనాలకు సరైన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్థానికులతో నా చుట్టుపక్కల గంజాయి విక్రయిస్తే తెలియజేస్తామని, డ్రగ్స్ లేని జీవితంపై నా స్నేహితులకు తెలియజేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సిఐలు రాములు నాయక్, మల్లికార్జునరావు సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఇరాన్ సుప్రీం లీడర్ ఆల్ ఖమేని హత్య ట్రంప్ నిరంకుశత్వానికి నిదర్శనం

**-హత్య కు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించిన సిపిఐ**




**దాచేపల్లి మేజర్ న్యూస్ :** ఇరాన్ సుప్రీం లీడర్ ఆల్ ఖమేని హత్య కు వ్యతిరేకంగా పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లో భారత కమ్యూనిస్ట్ పార్టీ సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను ప్రపంచ ఉగ్రవాదిగా అభివర్ణిస్తూ ఆల్ ఖమైని హత్య ను తీవ్రంగా ఖండించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిరంకుశత్వాన్ని తీవ్రంగా ఖండించారు. ఇరాన్ పై యుద్ధం ప్రకటించడం, ఇరాన్ సుప్రీం లీడర్ ను హతమార్చటం అమెరికా నిరంకుశత్వానికి నిదర్శనం గా పేర్కొన్నారు. ప్రపంచ ఉగ్రవాది డోనాల్డ్ ట్రంప్ గా అభివర్ణించారు. ఈ సందర్భంగా సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధోన్మాదాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని విజ్ఞప్తి చేశారు. నిధులు, నిక్షేపాల కోసం దేశాలను బెదిరించడం, వారి మాట వినకపోతే ఆ దేశం పై యుద్ధం ప్రకటించి ధ్వంసం చేయడం అమెరికా నైజంగా మారిందని, ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన దగ్గర్నుంచి ప్రపంచ దేశాలను బెదిరిస్తు,తన మాట వినని దేశాలపై యుద్ధం ప్రకటించి ఆ దేశాన్ని నాశనం చేసి అక్కడి ప్రజలను చంపడం పరిపాటిగా మారిందని ప్రపంచం లోని అన్ని వర్గాలు, దేశాలు అమెరికా, ఇజ్రాయెల్ నిరంకుశత్వాన్ని ఖండించాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా సెంటర్ లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణా రెడ్డి, బుర్రి కృష్ణా రెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, రాములు,కొమెర వెంకట్రావు, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సిబ్బందికి చంద్రన్న అండ : యాగంటి



**మాచర్ల మేజర్ న్యూస్ :** అంగన్ వాడీ సిబ్బందికి న్యాయం చేసింది చంద్రబాబు తెలుగుదేశం పార్టీ అని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. పట్టణ, గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలు ద్వారా చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తూ వారికి క్రమశిక్షణ, నైతిక విలువలతో విద్యను బోధిస్తూ సమాజ సేవా చేస్తూ రాష్ట్ర అభ్యుదయానికి తోడ్పడుతున్న వారే అంగనవాడి టీచర్స్ అని వారిని ప్రశంసించారు. రెండుసార్లు అంగన్వాడీ సిబ్బంది జీతాలు పెంచింది తెలుగుదేశం ప్రభుత్వమే అన్నారు. అంగన్ వాడీల 9 డిమాండ్లను చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది అని దశాబ్దాల గ్రాట్యుటీ కలను నిజం చేసింది. తెలుగుదేశం ప్రభుత్వం అని ప్రభుత్వం 58 వేలకు పైగా సిబ్బందికి రూ.75 కోట్లతో 5జీ స్మార్ట్ ఫోన్లు అందించి, వారిని స్మార్ట్ వర్క్ వైపు మళ్లించింది అని అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల సంక్షేమంతో పాటు, వారి అభ్యున్నతికి పాటుపడుతున్న ఏకైక నాయకుడు, వారి కష్టం తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారు మాత్రమే. ఆరోగ్యకరమైన గ్రామీణ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్ వాడీల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి అందించిన సహకారం అపారం. గతంలో ఏ ప్రభుత్వానికి, పార్టీకి సాధ్యం కాని విధంగా అంగన్వాడీ సిబ్బంది వేతనాలు రెండు సార్లు పెంచిన ఘనత టీడీపీకే దక్కుతుంది అన్నారు. ఈ ఘనత సంక్షేమానికి ఏమాత్రం తీసిపోని విధంగా నేడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం అంగన్వాడీల రెట్టింపు సంక్షేమానికి కృషి చేస్తోంది. ఏళ్లకేళ్లుగా అంగన్వాడీలు ఎదురుచూస్తున్న గ్రాట్యుటీ కలను ఎన్డీయే ప్రభుత్వం నిజం చేసింది. గ్రాట్యుటీ చెల్లింపు కోసం 2025 బడ్జెట్లో రూ.20 కోట్లు కేటాయించి అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే చంద్రబాబు ప్రభుత్వం అంగన్ వాడీల దశాబ్దాల కలను నిజం చేసింది అని సంతోషం వ్యక్తం చేశారు. అంగన్వాడీ సిబ్బందికి ప్రతినెలా 1న ఠంఛన్ గా జీతాలు చెల్లిస్తోంది కూటమి ప్రభుత్వం. రాష్ట్రంలో 58వేలకు పైగా ఉన్న అంగన్వాడీ సిబ్బంది పనితీరు మెరుగుపరిచేందుకు, వారి శ్రమను సులభతరం చేసేందుకు వారికి రూ.75 కోట్ల విలువైన 5జీ స్మార్ట్ ఫోన్లు అందించింది. ఈ స్మార్ట్ ఫోన్ల వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్ వాడీ సిబ్బంది అందించే సేవల్లో వేగం.. సమర్థత.. పారదర్శకత పెరిగాయి అని వెల్లడించారు. రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లోని మరుగుదొడ్ల నిర్వహణ, తాగునీటి సౌకర్యం కోసం ప్రత్యేకంగా భారీ నిధులు విడుదల చేసింది కూటమి ప్రభుత్వమే. వీటితోపాటు అదనంగా ప్రతి కేంద్రంలో టీవీ, ఆర్వో ప్లాంటు, టీచర్లు, ఆయాలకు 15 రోజులు వేసవి సెలవులు, చిన్నారులకు ప్రత్యేక ఆటవస్తువులు, బోధనోపకరణాలు, బోధనా ఛార్టులతో పాటు, నాణ్యతతో కూడిన హైజీనిక్ వంటపాత్రల్ని అంగన్ వాడీ కేంద్రాలకు అందించింది కూటమిప్రభుత్వం అని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 5వేల అంగన్వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి అంగన్ వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేసిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానికే దక్కుతుంది. త్వరలోనే 5వేల మంది అంగన్వాడీ సహాయకుల్ని నియమించాలని కూటమిసర్కార్ నిర్ణయించింది. అంతేకాకుండా ఇప్పుడున్న కార్యకర్తల్లో అర్హులైనవారికి టీచర్లుగా పదోన్నతులు కల్పించి, పూర్తిస్థాయి వేతనాలు అందించనుంది. ఈ విధంగా అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను పరిష్కరించడం ద్వారా, ప్రజాప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థపట్ల తనకున్న చిత్తశుద్ధిని, అభిమానాన్ని చాటుకుంది." అని యాగంటి మల్లికార్జున రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# లాభసాటి వ్యవసాయమే కూటమి లక్ష్యం

- జగన్ వంచనతో మోసపోయిన రైతులకు భరోసా
- రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ
- శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** వ్యవసాయాన్ని పరిపుష్టి చేసి, రైతుకు సాగును సౌలభ్యం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం ముప్పాళ్ళ మండలంలోని బొల్లవరం, సత్తెనపల్లి మండలంలోని కంటెపూడి గ్రామాలలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయా గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కన్నా మాట్లాడుతూ...రైతు బతుకులు మారాలి అన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.తమ సొంత భూముల పట్టాదారు పాస్ పుస్తకాల పై జగన్ ఫోటో వద్దన్న రైతుల కోరిక మేరకు, ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. గతంలో పట్టాదారు పాసుపుస్తకం పైనే కాకుండా, సరిహద్దు రాళ్లపై కూడా జగన్ రూ.700 కోట్ల ప్రజా ధనంతో తన ఫోటో వేసుకున్నాడని విమర్శించారు. అంగన్వాడీలకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని వివరించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా రెండు సార్లు అంగన్వాడీ వేతనాలు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికీ, చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు.ఎన్నికల్లో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు విడుదల చేసి, ఒక్కో కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించింది.అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీననే వేతనాలు అందేలా చర్యలు తీసుకుని, జీతాల ఆలస్యానికి శాశ్వతంగా చెక్ పెట్టిందని తెలిపారు. మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్ లుగా పదోన్నతి కల్పించి, పూర్తి స్థాయి వేతనాలు అందించనుంది. అలాగే కొత్తగా 5,000 మంది అంగన్వాడీ సహాయకులను నియమించనుందన్నారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరిష్కరించింది. వేతనాల పెంపు అంశాన్ని కూడా వీలైనంత వరకు అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది.గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దివాళ తీసి వెళ్ళిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ ఎంపీపీ కళ్ళం వీర భాస్కర రెడ్డి,సత్తెనపల్లి ఎంపీపీ యలవర్తిపాటి జై బూన్ బి,తెలుగుదేశం పార్టీ నర్సారావు పేట పార్లమెంటు ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు, నాయకులు తదితరులున్నారు.

# పిజిఆర్ఎస్ లో అందే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

## - నగర కమిషనర్ కె.మయూర్ అశోక్




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ లో అందే ఆర్జీలను త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పరిష్కారంకు జాప్యం జరిగితే తగిన వివరాలను అర్జీదారులకు తెలియచేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అర్జీలను తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రజల నుండి అర్జీలు తీసుకొని మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీల పరిష్కారం పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సచివాలయం పరిధిలోనే పరిష్కారం చేసే అంశాలపై ఎవరైనా పిజిఆర్ఎస్ కి ఫిర్యాదులు అందిస్తే సంబందిత కార్యదర్శులు, అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి అర్జీని నిర్దేశిత గడువు మేరకు పరిష్కారం చేయాలని, జీరో బియాండ్ ఎస్ఎల్ఏ నిర్వహించాలన్నారు. అర్జీలు రీ ఓపెన్ అయితే విభాగాధిపతులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం త్రాగునీటి సరఫరాపై ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడుతూ ప్రతి రోజు త్రాగునీటి సరఫరా సమయంలో ఒక్కో ఎమినిటి కార్యదర్శి 10 శ్యాంపిల్స్ తీసి రిజిస్టర్ లో నమోదు చేయలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 46 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 12, ఇంజినీరింగ్ విభాగం 20, రెవెన్యూ విభాగం 5, ప్రజారోగ్య విభాగం 7, అకౌంట్స్ విభాగం 1 ఉపా సెల్ విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, జి.సాంబశివరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

# శ్రీనివాసరావు మృతి టిడిపికి తీరని లోటు

## - గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి పడమట జగదీష్ కుమార్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని మండలం నంబూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డ్ నెంబర్ మేడా శ్రీనివాసరావు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి పడమట జగదీష్ కుమార్ పేర్కొన్నారు ఇటీవల అనారోగ్యానికి గురైన మేడా శ్రీనివాసరావు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు విషయాన్ని తెలుసుకున్న పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మేడా శ్రీనివాసరావు పార్థివ దేహాన్ని సందర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వారి కుటుంబ సభ్యులకు తెలియపరిచారు ఈ సందర్భంగా పడమట జగదీష్ కుమార్ మాట్లాడుతూ మేడ శ్రీనివాసరావు మృతి గురించి స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు తెలియజేయగా ఆయన తన ప్రగాఢ సానుభూతిని వారి కుటుంబ సభ్యులకు తెలియజేసినట్లు తెలిపారు తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమం విజయవంతం చేయడంలో మేడ శ్రీనివాసరావు తనవంతు కృషి చేసే వారని నంబూరు 14 వ వార్డులో తెలుగుదేశం పార్టీ మెజార్టీ కోసం మేడా శ్రీనివాసరావు విశేషంగా కృషి చేసే వారని గుర్తు చేసుకున్నారు పార్టీ పట్ల అంకితభావంతో నిబద్ధతో పనిచేసే కార్యకర్తగా నంబూరు గ్రామంలో ప్రతి ఒక్కరికి శ్రీనివాసరావు సుపరిచితుడని అలాంటి వ్యక్తి భౌతికంగా మన మధ్య లేకపోవడం జీర్ణించుకోలేకపోతున్నట్లు పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ మేడా శ్రీనివాసరావు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు మేడ శ్రీనివాసరావు పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో నంబూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జయరామిరెడ్డి మైనార్టీ నాయకులు మోసిన్ టిడిపి నాయకులు ఉయ్యూరు వెంకట సాంబిరెడ్డి కొరిటాల రవీంద్ర తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీ సుందరీకరణకు సహకరించండి..!

## - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ సుందరీకరణకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. పట్టణంలో నూతనంగా వేస్తున్న ఇన్నర్ బైపాస్ రోడ్డు పనులను ఆయన సోమవారం స్వయంగా పరిశీలించారు. స్థానిక రింగ్ రోడ్డు వద్ద నుంచి మార్కెట్ యార్డ్ వరకు జరుగుతున్న రోడ్డు పనులను, డ్రైనేజీ నిర్మాణాలను అధికారులతో సమీక్షించారు. నాణ్యత ప్రమాణాలను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. డ్రైనేజీ అక్రమణలను గుర్తించి, అక్రమణలను తొలిగింపుకు చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# స్పేస్ఇన్ఫ్ టెక్నాలజీస్, ఆర్.వి.ఆర్ మధ్య ఒప్పందం



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఏఐ ఆధారిత రిమోట్ సెన్సింగ్, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ టెక్నాలజీలు భూగోళ ప్రస్తుత పరిస్థితులను విశ్లేషించడమే కాకుండా భవిష్యత్ ప్రణాళికలకు, విపత్తుల నివారణకు కీలకంగా మారుతున్నాయని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (అమరావతి) కేంద్రంగా వున్న స్పేస్ఇన్ఫ్ టెక్నాలజీస్ ఫౌండర్, సీఈఓ డా. శ్రీదేవి తాళ్లూరి పేర్కొన్నారు. స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్, జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం స్పేస్ఇన్ఫ్ టెక్నాలజీస్, కళాశాల మధ్య ఏఐ - జియోస్పేషియల్ శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా డా. శ్రీదేవి తాళ్లూరి, కళాశాల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. అనంతరం సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం నిర్వహించిన "మ్యాపింగ్ ది ఫ్యూచర్: ఏఐ - పవర్డ్ రిమోట్ సెన్సింగ్ అండ్ జి.ఐ.ఎస్" సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. శ్రీదేవి తాళ్లూరి, ఉపగ్రహ డేటా విశ్లేషణ, భూభాగ పరిశీలన, వ్యవసాయం, పట్టణ ప్రణాళిక, విపత్తు నిర్వహణ, పర్యావరణ పర్యవేక్షణ వంటి రంగాల్లో ఏఐ వినియోగాన్ని వివరించారు. సమాజ హితానికి రియల్ టైమ్ నిర్ణయాలు తీసుకునే అంతర్జాతీయ స్థాయి సాంకేతిక శిక్షణను అందించేందుకు ముందుకుకొచ్చిన స్పేస్ఇన్ఫ్ టెక్నాలజీస్ ఫౌండర్, సిఈఓ డా. శ్రీదేవి తమ కళాశాల పూర్వ విద్యార్థి కావడం ఆనందదాయకమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా భవిష్యత్లో సంయుక్తంగా వర్క్షాప్లు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్లు, హ్యాకథాన్లు, పరిశోధనా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు గ్లోబల్ స్థాయి అవకాశాలు కల్పించనున్నట్లు కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్&డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ &అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి.శ్రీనివాసరావు, డా.ఏ.ఎస్. ప్రసాద్, డా.కె. స్వర్ణశ్రీ, డా.కృష్ణ సాయి, తేజస్విని అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116


## 105 మందికి కృత్రిమ పాదములు అందజేత



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు కాళ్ళు కోల్పోయిన వారికి, అనారోగ్య రిత్యా కాళ్ళు తీసివేసిన వారికి ఉచితంగా 105 మందికి కృత్రిమ పాదములు ఉచితంగా అందించటం ఆనందకరమని రోటరీ క్లబ్ గుంటూరు సెంటోనియల్ అధ్యక్షులు డాక్టర్ వీర తెలిపారు. గుంటూరు బృందావన్ గార్డెన్స్ కమ్మ హాస్టల్ నందు ఏర్పాటుచేసిన ఉచిత శిబిరంలో అమెరికాకు చెందిన ఏకం స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినియల్, ఖమ్మం రోటరీ ట్రస్ట్, రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. శిబిరానికి వచ్చే వారికి కమ్మ జన సేవాసమితి ఆధ్వర్యంలో అల్పాహారం, భోజనం ఏర్పాట్లు నిర్వహించారు. పంపిణీ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## "బెజగం" కి పౌరాణిక నట కళా రారాజు, నట కళా ప్రపూర్ణ పురస్కారాల ప్రదానం

### - వర్ధమాన పౌరాణిక కళాకారుడు బెజగం రవికుమార్ కు పలువురి ప్రశంసలు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణమునకు చెందిన వర్ధమాన పౌరాణిక కళాకారుడు బెజగం రవి కుమార్ కి పౌరాణిక నట కళా రారాజు, పౌరాణిక నట కళా ప్రపూర్ణ జాతీయ పురస్కారాలను అందుకున్నారు. పౌరాణిక కళా రంగం లో రవి కుమార్ 20కి పైగా విభిన్న వైవిద్య పాత్రలను ధరించి రెండు రాష్ట్రాల స్థాయిలో ప్రదర్శనలు చేసి ప్రేక్షకులును రంజింప చేసారని అందుకు గాను ఈ పురస్కారాలు ప్రధానం చేశామని సి. ఇ. ఎస్. ఫౌండేషన్ అధినేత కె. బుచ్చేశ్వరరావు తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని పౌరాణిక పాత్రలను ధరించి మంచి పేరు ప్రాఖ్యతులు పొందాలని ఆయన అభినందించారు. ఒంగోలు కేశవ శివాలయం ప్రాంగణం లో సోమవారం పరభావ ఉగాది, అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగారెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో సంస్థ వివిధ రంగాలలో ప్రావీణ్యం పొందిన వారికీ విద్యా, సాహిత్య, అర్చకులు, సమాజ సేవా రంగాలలో వారికీ ఉగాది పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ పురస్కారాల ప్రధానం నాట్య గురువు సిధాంబీ,వరల్డ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ వైస్ చైర్మన్ కె శృతి, ఒంగోలు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ చైర్మన్. ఇ వి. ఎస్. లక్ష్మి,.ముఖ్య అతిధి సి.డి. పి. ఓ కళ్యాణి వర్మా, తదితరులు పాల్గొన్నారు. రవి కుమార్ ని సత్తెనపల్లి లో వివిధ కళా సంస్థల ప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.